ముసునూర్ సుహాస్‌ని పరామర్శించిన సీపీఐ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-తాడేపల్లి : గతవారం రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ తాడేపల్లి మండల కార్యదర్శి ముసునూరు సుహాస్‌ను ఆదివారం చిర్రావూరులోని వారి నివాసంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు పరామర్శించారు. సుహాస్ ఆరోగ్య పరిస్థితిని అజయ్ కుమార్, సీపీఐ నేతలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

11 నుంచి 18 వరకు వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో ఈ నెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మంగళగిరి వాలీబాల్ లీగ్-3 టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య తెలిపారు. సన్నాహక సమావేశం నిర్వహించి టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో ఆది వారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని అన్నారు. ప్రథమ బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ.50 వేలు, తృతీయ బహుమతి రూ.25 వేల నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 7వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పోటీలను నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9866483147, 9290906826 నెంబర్లలో సంప్రదించాలన్నారు. 10 మంది టీం ఆధార్ కార్డు, ఫోటో, ఓటర్ ఐడి కార్డు జీరాక్స్‌లను 7వ తేదిలోపు మంగళగిరి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ప్రతి మ్యాచ్‌కు గంటకు ముందు టోర్నమెంట్ ఆర్గనైజర్లకు టీమ్ మొత్తం రిపోర్ట్ చేయాలన్నారు. కార్యక్రమంలో పడవల మహేష్, కొప్పుల మధు, మన్నం అశోక్, కందుల నాగార్జున, భోగి వినోద్, ఈపూరి జయకృష్ణ, మహమ్మద్ ఆరిఫ్, గంటా దుర్గాప్రసాద్, గోలి మధు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శ : గంజి చిరంజీవి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో మృతి చెందిన పలు కుటుంబాలను నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి చిరంజీవి పరామర్శించారు. మృతి చెందిన పార్థివదేహాలను సందర్శించి ఘన నివాళులర్పించారు. నవులూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల శేషారావు అనారోగ్య కారణాలు వల్ల మరణించడంతో నియోజక వర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి బత్తుల శేషారావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కాజా గ్రామం కాపు నాయకులు కమ్మెల సాంబశివరావు మృతి చెందగా వారి భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన సంతాపాన్ని తెలియజేశారు. పాత మంగళగిరి 17వ వార్డుకు చెందిన నక్క కృష్ణ తల్లి నక్క తిరుపతమ్మ ఆదివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గంజి చిరంజీవి మట్టి ఖర్చులు నిమిత్తం వారి కుటుంబానికి రూ.5 వేలు స్థానిక వైసీపీ నేతలతో ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. మంగళగిరి టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న బంగారం పని చేతి కార్మికుడు పెసల దుర్గాప్రసాద్ ఆకస్మిక మరణంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు స్థానిక వైసీపీ నేతలతో వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు.

ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి విజేతలకు కిట్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆడుదాం ఆంధ్రా మంగళగిరి నియోజకవర్గం నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన బాలికలు హసీనా, నీలిమాదేవి, కృష్ణకుమారి, లక్ష్మి, భార్గవి, నాగరాణి, ఆల్ఫాన్, ధనలక్ష్మి, అమష బేబీ, భానుశ్రీలకు ఆదివారం వైసీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి కబడ్డీ కిట్టు, టీ షర్టు షూస్ అందజేశారు. కబాడీ పురుషుల విభాగంలో మంగళగిరి నియోజకవర్గం నుంచి జిల్లా స్థాయిలో రన్నర్‌గా గెలుపొందిన ప్రేమ్ కుమార్, నరేంద్ర, జస్వంత్, సుధాకర్, సాయి, ప్రసన్న, రాజేష్, నాగూరు బాజీ, ఆంజనేయులు, గణేష్ టీంకి షూస్, కిట్టు అందజేశారు. వేమారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'ఆడుదాం ఆంధ్రా' ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు.

నేడు డాక్టర్ గరికపాటి రాజారావు 110 వ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజా సమస్యలను ఇతివృత్తాలుగా మలచి జనాన్ని చైతన్యపరచిన డాక్టర్ గరికపాటి రాజారావు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు నగర సమితి అధ్యక్షులు మెట్టపల్లి మహేంద్ర అన్నారు. గరికపాటి రాజారావు 110 వ జయంతి గుంటూరు నగరంలోని మల్లయ్యలింగం భవన్‌లో ఈ నెల 5వ తేదిన ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కవులు, కళాకారులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ముసునూర్ సుహాస్‌ని పరామర్శ : సీపీఐ

విశాలాంధ్ర-తాడేపల్లి : గత వారం రోడ్డు ప్రమాదంలో చెయ్యి విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ తాడేపల్లి మండల కార్యదర్శి ముసునూరు సుహాస్‌ను ఆదివారం సాయంత్రం చిర్రావూరులోని వారి నివాసంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీనియర్ నాయకులు మానికొండ డాంగే, మునగాల రామారావు పరామర్శించారు. ఈ సందర్భంగా సుహాస్ ఆరోగ్య పరిస్థితిని సీపీఐ నేతలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

లక్కరాజు సాయికి సాహితీరత్న బిరుదు

విశాలాంధ్ర-తెనాలి : ప్రముఖ సాహిత్యకారుడు బహుముఖ ప్రజ్ఞాశాలి స్వరలయ అధ్యక్షులు లక్కరాజు సాయికి సాహితీరత్న బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో అభినందన సభ జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు మాచిరాజు రామకృష్ణమూర్తి మాట్లాడుతూ స్వరలయ 500 కార్యక్రమాలు నిర్వహించి ఆ సంస్థకు వన్నె తెచ్చిన ఘనత లక్కరాజు సాయికే దక్కుతుందన్నారు. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని కోరారు. లక్కరాజు సాయిని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి పి.సూర్యప్రకాశరావు, ట్రెజరర్ హృదయరాజు, గరికపాటి సుబ్బారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

- రైతు, కార్మిక సంఘాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం గద్దించటమే ప్రధాన ధ్యేయంగా ఈనెల 16వ తేదీ గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను కేంద్రంలోని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఉమ్మడిగా పిలుపునివ్వడం జరిగిందని ఈ గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం గుంటూరులోని బ్రాడీపేటలో గల పియల్‌రావు రైతు సంఘం కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూజిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ రాష్ట్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ నేడున్న బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ వారికి అప్ప చెప్ప డమే కాకుండా కార్పొరేట్ సంస్థలు బ్యాంకులు తీసుకున్న 13 లక్షల కోట్ల రూపాయలను బ్యాంకులో రద్దు చేయడం జరిగింది.

అదే పద్ధతిలో దేశంలో ఉన్న రైతాంగానికి 4.5 లక్షల కోట్లు రద్దు చేసినట్లయితే దేశం అభివృద్ధి పథంలో నడవటానికి అవకాశం ఉంటుందన్నారు. కేరళ రాష్ట్రం తరహాలో రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని తెలియజేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల్లో ప్రకారం రైతు రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా చేస్తామని ఎన్నికల ముందు నరేంద్ర మోదీ దానికి భిన్నంగా రెట్టింపు అప్పులను చూపించారన్నారు. ఈ మధ్య జరిగిన పార్లమెంట్లో 175 చట్టాలను తీసుకువచ్చి వ్యవసారంగాన్ని, కార్మికులు యావత్తు ప్రజానీకానికి నష్టం చేకూర్చేలా ఈ చట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు. అసైన్మెంట్ రైతులు నష్టం చేకూర్చే విధంగా రకరకాల చట్టాలతో రాను న్న కాలంలో ఏ భూమి కూడా రైతుకు పేద రైతులకు చందకుండా కార్పొరేట్ల సంస్థలకు అప్పజెప్పే విధంగా భూములను ఈ చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. రాజధాని అభివృద్ధి ఇస్తామని చెప్పి బడ్జెట్లో కేటాయించ లేదు.

ప్రత్యేక హోదా ఈ బడ్జెట్‌లో చెప్పలేదు. ఎన్నో ఉద్యమాలు చేసి కార్మికుల హక్కులు సాధించుకుంటే ఇప్పుడు వారి హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడలు తీసుకువచ్చి యావత్తు కార్మికులకు నష్టం చేయకూర్చే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్రాన్ని అనుసరిస్తూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన లాంటి పార్టీలు కూడా నరేంద్ర మోడీకి పూర్తిగా లొంగిపోవడం అంటే యావత్తు ప్రజానీకానికి నష్టం కలిగించినట్లున్నారు. ఈ పరిస్థితుల్లో నరేంద్ర మోడీ గద్దించకపోతే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల్లో ఉన్న చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా రోడ్ న పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి హనుమంతరావు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డ నాగేశ్వరావు, కిసాన్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కాల్వ శ్రీధర్ రావు, ఐయఫ్‌టీయూ జిల్లా నాయకులు మేకల రవి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, భారత బచావో జిల్లా నాయకులు నవ జ్యోతి, మున్సిపల్ వర్కర్ నాయకులు శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ ప్రధానంగా మండల స్థాయిలో ఈ బంద్ జరగాలని, గ్రామస్థాయిలో ఉన్న రైతులు కార్మికులు, విద్యార్థి, యువజన, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 16 తేదీన జరగనున్న గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సెంట్రింగ్ యూనియన్ సిబ్బంది

విశాలాంధ్ర-పొన్నూరు : జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల జీవన విధానం రోజురోజుకి దిగజారిపోతుందని సీపీఐ నాయకులు ఆరేటి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం భవన నిర్మాణ కార్మికుడు జంపాల వీరస్వామి మృతికి సంతాపం తెలియజేశారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ఎంతోమంది భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేస్తూ కార్మిక సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉంటూ ప్రమాదం జరిగిన తర్వాత ఎలాంటి రాయితీలు రాకపోవడం దురదృష్టకరమని తెలిపారు. రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు మృత్యువాత పడితే ఆ కుటుంబానికి దిక్కు ఎవరని ప్రశ్నించారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకినీరెత్తినట్లు ఉండటం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఆ కుటుంబానికి సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

అసెంబ్లీ, పార్లమెంట్‌లో మా గొంతుకలు వినిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది దేవాంగుల ఓట్లు ఉన్నాయని, రాజకీయంగా తగిన ప్రాధాన్యతను ప్రధాన రాజకీయ పార్టీలు ఇవ్వడం లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డీకే. నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం, అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి ఎన్నారై జంక్షన్ వద్ద ఉన్న చేనేత సర్కిల్ బైపాస్, ఎన్నారై, పాత మంగళగిరి సీతారాముల వారి కోవెల మీదుగా ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్ వరకు దేవాంగ ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన దేవాంగ ఆత్మ గౌరవ సభకు అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకటరమణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేవాంగులు రాజకీయ చైతన్యం కలిగి ఉండాలన్నారు. రాజకీయంగా బలపడటం ద్వారానే మన సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. దేవాంగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీకే నాగరాజు, పుచ్చల రామకృష్ణ, పొన్నూరు మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ సజ్జ హేమలత మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలు దేవాంగులను ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇచ్ఛాపురం నుంచి ధర్మవరం వరకు ప్రతి నియోజకవర్గంలోనూ దేవాంగుల ఓట్లు 10 వేల నుంచి 15 వేల ఓట్లు ఉన్నాయని, వీటి ద్వారా గెలుపు, ఓటములు నిర్ణయించబడే స్థాయిలో ఉన్నామన్నారు. ప్రధానంగా చీరాల నియోజకవర్గంలో సుమారు 50 వేల ఓట్లు ఉన్నాయని చెప్పారు. ఈ సభలో బీరక ప్రసాదు, ఆకాశపు స్వామి, నక్కిన రాజశేఖర్, నక్కిన విజయలక్ష్మి, ఏరాసు అరుణ బాబు, ఆనెం ఆనంద కుమార్, పులి రామచంద్ర, గిద్దలూరి ఎర్ర స్వామి, సజ్జ వెంకటేశ్వరరావు, అల్లకసిరి ప్రసాదు, నక్కిన దొరబాబు, అల్లక తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర-మంగళగిరి : పాలక ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ షిబ్లి అన్నారు. నగరంలోని ఈద్గా షాదీఖానాలో ఆదివారం మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇస్లామిక్ ఫ్రంట్ సహకారంతో రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించారు. అంజుమన్ అధ్యక్షుడు షేక్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫారుఖ్ షిబ్లి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో చాలామంది సిద్ధం... సిద్ధం... అంటున్నారని, వారు సిద్ధం అయితే ప్రజలు కూడా సంసిద్ధంగా ఉన్నారన్నారు. ముస్లిం మైనార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగపడుతు న్నారే తప్ప హక్కులను సాధించుకోలేకపోతున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు ముస్లింల హక్కులు కాలరాశాయని విమర్శించారు. భవిష్యత్తులో ముస్లింల హక్కుల సాధన దిశగా ముందుకు సాగుతామని, ముస్లింల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహిం చడం జరిగింద న్నారు. రానున్న ఎన్నికల్లో ముస్లింలు చాకచక్యంగా ఆలోచించి అభిమానంతో కాకుండా బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి షేక్ అక్రమ్, జమియత్ ఉలేమా ఏపీ కన్వీనర్ మౌలానా హుస్సేన్ మజాహరి, సమితి లీగల్ సెల్ అధ్యక్షుడు ఎండీ సలీం పాషా, సమితి సలహాదారు, మానవతా సందేశ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా మక్బూల్ అహ్మద్ నద్వి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధుల విషయంలో అజాగ్రత్త తగదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మనం ఆహారం తీసుకున్న క్షణం నుంచి కిడ్నీల పని ప్రారంభమవుతుందని, మన శరీర ఆరోగ్యానికి కిడ్నీల అవసరం..ప్రాముఖ్యత గురించి అర్థం చేసుకుని ఆ వ్యాధుల విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి దేవి బోరెడ్డి హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం 'కిడ్నీ సంబంధిత వ్యాధులుపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వరలక్ష్మి దేవి మాట్లాడుతూ మన శరీరానికి గుండె, మెదడు, ఊపిరితిత్తులు ఎంత ముఖ్యమో మూత్ర పిండాలు కూడా అంతే ముఖ్యమని అన్నారు. పిడికిడు సైజ్‌లో చిన్నగానే ఉన్నా మూత్రపిండాలు లేకుండా మనం ఎక్కువ కాలం బ్రతకలేమన్నారు. శరీరంలోని మిగతా అవయవాలన్నీ తమకు తాము సక్రమంగా పని చేయటానికి మూత్రపిండాలుపై ఆధారపడితాయని పేర్కొన్నారు. రక్తాన్ని వడబోయటం, శరీరంలో నీటిని సమతుల్యత స్థితిలో ఉంచటం, మలినాల్ని బయటకు పంపటం, బీపీని కంట్రోల్ చేయటం, ఎర్రరక్త కణాల తయారీకి, ఎముకల పుష్టి కోసం కిడ్నీలు పని చేస్తాయని వెల్లడించారు. వృద్ధులు ఆహారం విషయంలో జాగ్రత్తలు, మార్పులు తీసుకోవాలని పేర్కొన్నారు. వృద్ధులకు ఎక్కువగా కిడ్నీ సమస్యలు వస్తుంటాయని తెలిపారు. ఈ ఆరోగ్య సభలో కొండా శివరామిరెడ్డి, వీవీరావు, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసుని కల్యాణం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి తాలూక హైస్కూలు గ్రౌండులో గత ఏడు రోజులుగా శ్రీసాలిగ్రామ మఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ గోవింద నామ జపయజ్ఞ పూర్ణాహుతి మరియు శ్రీ వేంకటేశ్వర సప్తాహ వైభవోత్సవాలు ఆదివారంతో ముగియసున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ నంబూరు కృష్ణమూర్తి తెలిపారు. ప్రజ్ఞానంద ఆధ్వర్యంలో గోవిందనామ జపయజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమంలో శ్రీనివాసుని కల్యాణం 12000 వేల మంది దంపతులతో వైభవోపేతంగా జరిగింది. ఉదయం సుప్రభాత సేవ, తోమాల సేవ, కొలువు అర్చన బాలభోగం నవనీత హారతి దివ్య ప్రబంధం అర్చనలు బాలస్వామిజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వేదపండితులచే పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఉప్పల నాగేశ్వరరావు, మునగాల శ్యాంప్రసాద్, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, ప్రభారాణి, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఎండోమెంట్ అవార్డ్స్ ప్రధానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై దివంగత పచ్చిపులుసు రామకుమారి 8వ వర్ధంతి ఆదివారం జరిగింది. రామ కుమారి ఎండోమెంట్ స్కాలర్‌షిప్స్ గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకటనారాయణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, పచ్చిపులుసు రాఘవరావు, పచ్చిపులుసు ప్రభావతి విజయ శంకర్, ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

30వ డివిజన్‌లో గడపగడపకు సీపీఐ కార్యక్రమం

విశాలాంధ్ర-గుంటూరు : సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు పోరాట నిధి, గడప గడపకు సీపీఐ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏటీ అగ్రహారం 30వ డివిజన్ సీపీఐ కాలనీలో పార్టీ నిధి విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ప్రారంభించారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యవర్గ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, మంగా శ్రీనివాస్ రావు, నగర నాయకులు నూతలపాటి చిన్న, కూరకుల రాంప్రసాద్, స్థానిక నాయకులు కె.రెడ్డేయ్య, థామస్, షేక్ కాశిం, ఆర్.శీను, లోకనందం, రమణయ్య, కప్పల శ్రీనివాస్, కోటేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాలకు గుర్తింపునిచ్చినట్లే, బీసీ ఉద్యోగ సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపునివ్వాలని సంఘ నాయకుల అభ్యర్థన మేరకు అన్ని సంస్థల డిపార్టుమెంట్లలో పనిచేసే బీసీ ఉద్యోగుల సమస్యలన్నింటినీ సత్వరమే పరిష్కరించుటకు ప్రభుత్వాలతో పాటు, ఉన్నతాధికారులంతా సమన్వయంతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ రాష్ట్ర కార్యాల యంలో బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి ఉమామహేశ్వర రావు అధ్యక్షతన జరిగిన బీసీ ఉద్యోగ సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో కేసన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల వలనే బీసీ అభ్యర్థుల ఉద్యోగ నియామకాలలో బ్యాక్లాగ్ పోస్టులను గుర్తించి, ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఏళ్ల తరబడి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న బీసీ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అన్ని డిపార్టుమెంట్లలో హెచ్‌ఓడీలు గానూ, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్‌ల నియామకాలలో బీసీ అభ్యర్థులకు ప్రాధాన్యతనియ్యాలని, బీసీ ఉద్యోగుల్లో ఉన్న సామాజిక అభద్రతను తొలగించి, ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు. గుంటుపల్లి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వర్టికల్‌గా అమలు చేస్తున్న సామాజిక రిజర్వేషన్లలోను, ఉమెన్స్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, ఎక్స్ సర్వీస్ కోటాలలో హారిజంటల్‌గా అమలవుతున్న రిజర్వేషన్ల ప్రక్రియలోని అన్ని లోపాలను సరిదిద్దాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ క్రిమిలేయర్ పరిధి నుంచి బీసీ ఉద్యోగుల పిల్లలను మినహాయించాలని, క్రమశిక్షణ చర్యల పేరిట ఉద్యోగులపై వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చింతా నాగరాజు నియామకం జరిగింది. ఈ సమావేశంలో బోనాల మారుతి గోవింద ప్రసాద్, పారేపల్లి మహేష్, డి.శ్రీనివాస రావు, వుడతా శ్రీనివాసరావు, ఆలా శివాజీ, తిరువీధుల కిరణ్, కాట్రు ధనుంజయ్, జంజనం ప్రసాద్, ఎనుముల నరసింహారావు, దామర్ల నారాయణ, మాదు వెంకటేశ్వరరావు, జి.జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన పొత్తూరు గ్రామ ప్రజలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలలో గణనీయమైన మార్పులు తెచ్చాయని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన.. జరుగుతున్న అభివృద్ధి..సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన ప్రత్తిపాడు నియోజకవర్గం పరిధిలోని పొత్తూరు గ్రామానికి చెందిన ప్రజలు ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ బాలసాని కిరణ్‌కుమార్‌తో కలిసి అప్పిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము) నేతృత్వంలో..పొత్తూరు సొసైటీ ఛైర్మన్ నాగం కాశీ విశ్వనాథం.. స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకట రమణ బ్రహ్మారెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయం వేదిక అయ్యింది. అనంతరం అప్పిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన పొత్తూరు ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలియజేశారు. జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ లాలుపురం రాము మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల సమయంలో పొత్తూరు ప్రజలు తీసుకున్న నిర్ణయం శుభపరిణామని, బాలసాని కిరణ్ నాయకత్వంలో నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ షేక్. సుభాని, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, పొత్తూరు నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందని, బీసీలు అభివృద్ధి చెందాలంటే అది ఒక టీడీపీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. ఆది వారం తాడేపల్లిలోని తన కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు చలవతోనే రాష్ట్రంలో బీసీలకు గుర్తింపు వచ్చిందని అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడితో బీసీలకు అన్ని విధాలా న్యాయం దక్కిందని అన్నారు. అణ గారిన కులాలను సమాజం నుంచి బయటికి తీసి వారికి రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే చంద్రబాబు పయనిస్తూ బీసీలే టీడీపీకి వెన్నెముక అనుకొని వారి కోసం అహర్నిశలు కష్టపడుతు న్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి బీసీ కష్టపడాలని కోరారు. 2024 ఎన్నికల్లో నారా లోకేష్ బాబుని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో మంగళ గిరి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి తాడిబోయిన భాస్కర్ పాల్గొన్నారు.

పేషంట్లకు పండ్లు పంపిణీ చేసిన సూపరింటెండెంట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జీజీహెచ్ ప్రాంగణంలో ఉన్న నాట్కో క్యాన్సర్ హాస్పిటల్‌లో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పేషంట్లకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ నుంచి పేషంట్లకు విముక్తి కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. క్యాన్సర్ నివారణకు ఆయుర్వేదిక్, యునానిలతో సాధ్యం కాదని, కేవలం అల్లోపతి ద్వారా మాత్రమే చికిత్స అందుతుందన్నారు. క్యాన్సర్ విభాగంలో పేషంట్లకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఏఆర్‌ఎంఓ డాక్టర్ కోనేటి నందన తేజ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్‌కు అత్యాధునిక చికిత్స

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గతంలో క్యాన్సర్ మహమ్మారి సోకితే మరణమే శరణ్యమని, కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక క్యాన్సర్ పేషంట్లకు పూర్తి స్థాయిలో అండదండలు అందిస్తూ వారి జీవితాలను కాపాడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఆదివారం గుంటూరులోని డిఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని ర్యాలికి సంబందించిన జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో క్యాన్సర్ నివారణ, నియంత్రణ, చికిత్సలుపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పని చేస్తోందన్నారు. క్యాన్సర్‌కు చికిత్స అందించేందుకు ఇప్పటికే ప్రతి మెడికల్ కాలేజీలో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతపురం, కాకినాడ, గుంటూరు బోధనాసుపత్రుల్లో 4 లైనాక్ మెషిన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఓ మెడికల్ కాలేజీల్లో క్యాన్సర్ విభాగాల ఆధునీకరణ, బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం రూ.6వందల కోట్లకు పైగా నిధులను క్యాన్సర్ చికిత్స కోసం ఆరోగ్యశ్రీ కింద ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ఏకంగా 600కు పైగా క్యాన్సర్ ప్రొసీజర్లకు ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా వైద్యం అందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే జగన్..జగన్ అంటే అభివృద్ధి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధి అంటే జగన్.. జగన్ అంటే అభివృద్ధి అని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా అన్నారు. నియోజకవర్గంలోని మంగళదాస్ నగర్ మినర్వా హోటల్ వద్ద..ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆటోనగర్ వై.జంక్షన్ వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డుకు నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, నగర కమిషనర్ కీర్తి చేకూరిలతో కలిసి శంఖు స్థాపన చేశారు. మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గం నుంచి నూరి ఫాతిమాను గెలిపించుకుని జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ముస్తఫా, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నూరి ఫాతిమా మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గంగలో కలిపాయని, కానీ జగనన్న ప్రభుత్వం వచ్చాక గ్రామం నుంచి జిల్లా వరకు.. జిల్లా నుంచి రాష్ట్రం వరకు అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. గత ప్రభుత్వం తెదేపా అడ్డదిడ్డంగా తవ్వి వదిలేసిన రోడ్లను తమ ప్రభుత్వంలో పూర్తి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌ఛార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే..

విశాలాంధ్ర-తాడికొండ : ప్రతి మహిళ లక్షాధికారి కావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ప్రతిపాడు శాసన సభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ బీఎస్ఎస్‌పీ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఆసరా నాలుగో విడత సంబరాల చెక్కుల పంపిణీ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడారు. మండలంలో 1262 డ్వాక్రా సంఘాలకు గడిచిన మూడు విడతల్లో రూ.32.36 కోట్లు రుణమాఫీ చేయటం జరిగిందన్నారు. అలాగే నాలుగవ విడతలో రూ.10.79 కోట్ల రుణమాఫీ చేయటం జరిగిందన్నారు. కులమత పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో మండల అభివృద్ధికి రూ.396 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. కరోనా సమయంలో మహిళలను ప్రభుత్వం ఆదుకుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి, శివ నాగరాజు, మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, పార్టీ మండల అధ్యక్షులు బి.వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవీంద్ర, మండల స్పెషల్ ఆఫీసర్ డి.సుధాకర్, ఎండీఓ పి.అనురాధ, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసులు రెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లీగల్ మెట్రాలజీ అధికారులు షాపులుపై దాడులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలో వివిధ ప్రాంతాలలోని షాపులుపై రాష్ట్ర విజిలెన్స్ కమిటీ మెంబర్ చదలవాడ హరిబాబు ఆధ్వర్యంలో లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు ఆదివారం నిర్వహించారు. ఈ దాడులలో బియ్యం అమ్మే షాపులలో బస్తాపై 26 కేజీలు అని ఉండగా కాటా 25 కేజీలు చూపటంతో 5 షాపులుపై కేసులు నమోదు చేశారు. నాటు కోళ్లు అమ్మే 5 షాపులుపై..చేపలు అమ్మే 5 షాపులుపై తూకాలలో తేడా గమనించి లీగల్ మెట్రాలజి ఇన్‌స్పెక్టర్ సునీల్ కేసులు రాశారు. ఈ దాడులలో లీగల్ మెట్రాలజీ అధికారులతో పాటు జిల్లా విజిలెన్సు కమిటీ సభ్యులు కవిత కూడా పాల్గొన్నారు.

ప్రాతూరు గ్రామంలో తోపుడు బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ప్రాతూరు గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్ సంయుక్త సహకారంతో శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు టీడీపీ కార్యాల యం ఎదుట 1 తోపుడు బండి-గుర్రపు రత్తయ్య, 1 బడ్డీ కొట్టు-ఇసుకపల్లి నాగమణి, 1 సెలూన్ చైర్-ఎలవర్తి సుభాష్‌కు జీవనోపాధి నిమిత్తం అందజే శారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు, ప్రాతూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాస్, ప్రాతూరు గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి ప్రాతూరు రాజేష్, ఆలపాటి సాంబయ్య, పాటిబండ్ల నరసింహారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసెంబ్లీలో జనసేన బలమైన పాదముద్ర వేస్తుంది

విశాలాంధ్ర - మంగళగిరి: రానున్న ఎన్నికల్లో అసెంబ్లీలో జనసేన బలమైన పాదముద్ర వేస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. మంచితనానికి, నిజాయితీకి మారు పేరైన జగన్మోహన్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఒక అర్జునుడిలా తామంతా కౌరవుల్లాగా భావిస్తున్నారని అన్నారు. సొంత చెల్లెలు షర్మిలను నీచంగా మాట్లాడితే ప్రోత్సహించే వ్యక్తి జగన్ అని అన్నారు. సొంత చెల్లెలికి గౌరవం ఇవ్వని వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి అని విమర్శించారు. ఏది ఏమైనా జనసేన అసెంబ్లీలో బలమైన పాదముద్ర వేస్తుందని అన్నారు. 98% ఓట్లు రాబట్టుకునేందుకు కసరత్తు చేస్తున్నామని అన్నారు.

పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలు చేరిక : తాను అబద్ధాలు చెప్పను అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదేపదే చెప్పటమే పెద్ద అబద్ధం అని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. తన కుమారుడు అనుదీప్ తో కలిసి ఆదివారం మంగళగిరి నగర పరిధిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎంపీ బాలశౌరి జనసేన పార్టీలో చేరారు. అందరం పార్టీని బలోపేతం చేసే విషయంలో పవన్ కళ్యాణ్ కు అండగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీ అంటే కష్టాలు ఉంటాయని విమర్శలు ఉంటాయని అన్నారు. వీటన్నింటినీ తట్టుకునేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తేల్చి చెప్పారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-అమరావతి: అమరావతి-బెల్లం కొండ డబుల్ లేన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అధి కారులను ఆదేశించారు. అమరావతి మండ లం జూపూడిలో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీ లించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఏవైనా సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. **వైసీపీలో పలువురు చేరిక :** నరసరావుపేట పార్లమెంటు సీటు బీసీలకు కేటా యించటంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని బీసీల పక్షపాతి అని కొనియాడుతూ అమరావతి మండల పరిధిలోని జూపూడి గ్రామంలో పెద్ద కూరపాడు నియోజకవర్గ వైసీపీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండలోని బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు నిర్వహించిన వినుకొండ రూరల్ మండల వైయస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 663 స్వయం సహక సంఘాల వారికి 3 కోట్ల 89 లక్షల పైగా నలుగోవ విడత ఆసరా సహాయం చెక్కులను గ్రూపు సభ్యులకు అందజేశారు. మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, వైయస్సార్ ఆసరా పథకం ద్వారా అక్క చెల్లిమ్మల ఖాతాల్లో నగదును జమచేస్తూ, వారి అభ్యున్నతికి దోహదపడుతు న్నారని తెలిపారు. అలాగే నవ రత్న పథకాల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేరుకుస్తున్నారని గుర్తు చేశారు. దేశ చరిత్రలో లోనే 250 కోట్ల రూపాయలను పథకాల రూపంలో ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదని అన్నారు. అలాగే డ్వాక్రా అక్కచెల్లెమ్మలు తీసుకున్న రుణాలను మాఫీచేసి ఆడిన మాట తప్పని ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ నిరూపించుకున్నార న్నారు. కార్యక్రమం అనంతరం వినుకొండ లో గతంలో అక్రమనలకు గురైన ఉన్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని, అర్హులైన 136 మంది లబ్ధిదారు లకు పట్టాలను ఇస్తున్నాం అని తెలిపారు. వినుకొండలో సరైన వైద్యశాల లేక మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట, గుంటూరు లాంటి పెద్ద ఆసుపత్రికి వెల్లవలసివస్తుందని, ఈ సమస్యను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వారు స్పందించి, వినుకొండలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణంకు అనుమతులు మంజూరు చేయటంతో పాటు నిధులు కూడా విడుదల చేశారన్నారు.

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులకు స్కాలర్షిప్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు

విశాలాంధ్ర వినుకొండ : తాను సేవా భావంతో గత 30 ఏళ్ల క్రితం శివశక్తి లీల అంజన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి నేటి వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నానని, అయితే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు దీన్ని వక్రీకరించి విషప్రచారం చేస్తున్నాడని, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి నిధులకు వారి కుటుంబ సభ్యులకు స్కాలర్షిప్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జీవి ఆంజనేయులు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమానికి శివశక్తి ఫౌండేషన్ మేనేజర్ జీవి రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ తాను చదువుకునే దశలో పేదరికం కారణంగా స్కాలర్షిప్ అందుకొని చదువు కున్నానని ఆ అనుభవంతో వ్యాపార రంగంలోకి అడుగు పెట్టిన నాటినుండి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మరింత సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. గత 25 ఏళ్లుగా ఫౌండేషన్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు కంటి ఆపరేషన్లు, స్కాలర్షిప్స్ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని ఓర్వలేని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు విష ప్రచారాలు చేస్తున్నాడని, చివరకు అన్నదానాలను కూడా పోలీసులచే అడ్డగిస్తున్నాడన్నారు. సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు అయోబు ఖాన్. పివి సురేష్ బాబు. పాల్గొన్నారు.

మాచర్ల రూరల్ సీఐగా సురేష్

విశాలాంధ్ర-మాచర్ల: మాచర్ల రూరల్ సీఐ గా కె.సురేష్ ఆది వారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఒంగోలు జిల్లా లోని పలు మండలాలలో ఎస్ఐగా విధులు నిర్వహించి ప్రమోషన్ పై ఇక్కడకు వచ్చారు. మాచర్ల రూరల్ సిఐగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన షేక్ సమీముల్లా బదిలీపై ప్రకాశం జిల్లా దర్శి వెళ్లినట్లు సమాచారం. తన పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయా మండలాలపై దృష్టి సారించినట్టు పేర్కొన్నారు.

అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ:గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలో జరిగిన వేడుక లలో పట్టణానికి చెందిన గుమ్మడి వృద్ధాశ్ర మము నిర్వాహకులు, సమాజ సేవకులు, కళాకారులు గుమ్మడి వెంకటే శ్వర్లు సామా జిక సేవలో గత 20 సంవత్స రాలుగా అందిస్తు న్నటువంటి సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్ చేతుల మీదుగా ఆదివారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అదే విధంగా ఏపీఎస్ఆర్టీసీలో చిరు ఉద్యోగిగా చేసే వృత్తిలో ఎంతో నిబద్ధత కలిగి తోటి ఉద్యోగులకు మార్గ నిర్దేశకుడిగా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ఏపీఎస్ ఆర్టీసీ ఆర్.యమ్, డిపో మేనే జర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. న్యాయవాదులు పొట్లూరి సైదారావు, షేక్ సిద్దయ్యలు మాట్లాడుతూ వృత్తి పరంగా, ప్రవృత్తిపరంగా ఇటు కుటుం బాన్ని అటు సమాజాన్ని సాటి వారికి సాయపడుతూ నిస్సహా యులకు చేయూత నందిస్తూ తన వంతు పాత్రను పోషిస్తున్న పట్టణ ప్రముఖులు గుమ్మడికి అవార్డులు దక్కినం దుకు చాలా సంతోషంగా ఉందని, ఇటు వంటి అవార్డులు రివార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ప్రముఖ కవి కరిముల్లా, లాయర్ భావన రామ్మోహన్రావు, గోరంట్ల తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.NO.9/2024

పిటీషన్:
షేక్ ఇల్యాస్ - పిటీషనర్
వర్సెస్
1. శ్రీపతి వెంకటరమణమూర్తి
2. సింగు బాలశౌరి, 3.గంగిశెట్టి [illegible]
4. [illegible] అప్పారావు 5. [illegible] అప్పారావు
6. శ్రీరాం సత్యనారాయణ, 6. శ్రీరాం [illegible]
7. [illegible]
8. [illegible]
9. శ్రీరాం [illegible]
10. కొత్తా పూర్ణచంద్రరావు
11. [illegible] 12. [illegible]
13. [illegible]
14. [illegible] 15. [illegible]
16. [illegible] 17. [illegible]
18. [illegible]
19. [illegible] 20. [illegible]
21. [illegible]
22. [illegible]
23. [illegible]
24. [illegible]
25. [illegible] 26. [illegible]
27. ది. అఫీషియల్ రిసీవర్ గుంటూరు
- రెస్పాండెంట్లు

పై నంబరు ఐ.పి. పిటీషన్లో శ్రీ [illegible] [illegible] సదరు వాయిదా ది.15-3-2024 [illegible] సదరు వాయిదా రోజు ఉ||గం|| 10-30 ని||లకు స్వయంగా గాని లేక లాయర్గారి ద్వారా గాని కోర్టులో హాజరై [illegible]

పి. చిన్న మస్తాన్
పిటీషనర్ తరుపు న్యాయవాది, [illegible]

వైసీపీకి మాజీ ఎమ్మెల్యే మక్కెన రాజీనామా

విశాలాంధ్ర-వినుకొండ: ఈ ఐదేళ్లుగా వినుకొండ నియోజకవర్గంలో వైసీపీ నవ రత్నాలు పథకం అమలు కాని కారణ ంగా, తనకు తన అనుచర వర్గానికి పలు అవమానాలు జరిగిన కారణంగా తాను తన అనుచర వర్గమంతా వైసీపీకి రాజీ నామా చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ఆదివారం నిర్వ హించిన ఆత్మీయ సమావేశంలో హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. ఆదివారం స్థానిక కేజీఎల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి మక్కెన అనుచర వర్గంగా ఉన్న నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, పలువురు సీనియర్ నాయకులు విను కొండ కూరగాయల మార్కెట్ యూని యన్ నాయకులు, ప్రస్తుత కౌన్సిలర్ నన్నేసాతో పాటు నియోజకవర్గంలోని సుమారు నాలుగు వేలకు మందికి పైగా హాజరయ్యారు. పలువురు సీనియర్ నేతలు మాట్లాడుతూ గుర్రం జాషువా పుట్టిన గడ్డపై జాషువా ఎమ్మెల్సీగా పని చేశారని, అలాగే కమ్యూనిస్టు యోధులు పులుపుల వెంకట శివయ్య పలువురు ఎమ్మెల్యేలుగా ఎంతో హుందాగా పద వులు నిర్వహించి నియో జకవర్గాన్ని అభి వృద్ధి బాటలో ఉంచి వినుకొండ పట్టణంలో ఎటువంటి మత ఘర్షణలు లేకుండా పాలన కొనసాగిం చారని. కానీ ఈ ఐదేళ్ల విను కొండ వైసీపీ పాలనలో దౌర్జన్యాలు పట్ట ణంలో ఘర్షణలో మితిమీరి పోయాయని. ఎమ్మెల్యే నోటికి హద్దు అదుపు లేకుండాపోయిందని అహంకారం పెరిగిపోయి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయాడని వారు ఎమ్మెల్యేపై ధ్వజ మెత్తారు. పార్టీ అధిష్టానం కూడా ఎటువంటి కట్టడి చేయని కారణంగా, తాము వైసీపీకి రాజీనామా చేస్తున్నామ న్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికా ర్జునరావు మాట్లాడుతూ గత ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా ఎమ్మెల్యేగా పని చేసి వినుకొండ నియో జకవర్గాన్ని అభివృద్ధి బాటలో ఉంచామ న్నారు. వినుకొండలో కమ్యూనిస్టులతో కలిసి ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని తన హయాం లోనే వినుకొండ మున్సి పాలిటీగా రూపు దిద్దుకుందని, పట్టణ మూడు ప్రాంతాలలో మున్సి పల్ కాంప్లెక్సుల నిర్మాణం జరిపి గుడ్విల్ పద్ధతి ద్వారా పలువురు లబ్ధి పొందుతూ మున్సిపాలిటీకి ఆదాయం సమకూరుస్తున్నారన్నారు. వైయస్సార్ హయాంలో తన ఎమ్మెల్యేగా పనిచేశా నని అప్పుడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి కోట్లాది రూపాయలు ఎదురు తెచ్చి వినుకొండ పట్టణాన్ని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. కాగా వైయస్సార్ మరణం అనంతరం ఆయనపై ఉన్న అభిమానంతో, వైసీపీలో చేరటం జరిగిం దని, ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గత ఎన్నికల్లో ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు గెలుపుకు తీవ్ర కృషి చేశానని మక్కెన అన్నారు. కాగా పార్టీ అధిష్టానం తనను చిన్న చూపు చూడటం ఒకటైతే, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు ఎక్కడ అమలు జరగని కారణంగా, నియోజకవర్గ ప్రజలకు తానేమి చెప్పలేకపోతున్నానని, అందు వల్లనే తన అనుచరుల సలహాలు తీసు కొని వైసీపీకి రాజీనామా నిర్ణయం తీసు కున్నట్లు మక్కెన వివరించారు. అలాగే నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నియోజక వర్గానికి కేంద్రం నుండి కోట్లాది రూపాయలు నిధులు తెచ్చారని. అయితే ఈసారి నరసరావు పేట టికెట్టు ఆయనకు నిరాకరించడం తో తాను బాధపడ్డానన్నారు. నియోజక వర్గంలో ఓ సభలో తాను, ఎంపీ పలు వురు ప్రజా ప్రతినిధుల సమక్షంలో, ధాన్యం ఎప్పుడు కొంటారు అని ప్రశ్నిం చిన ఒకరైతుపై ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు చెప్పుకో కొడతాను అని అనడంపై, ఎంతో మనస్థాపం చెందానని మక్కెన ఈ సందర్భంగా వివరించారు. తమ తుమ్మ వెంకటరెడ్డిభవిష్యత్ కార్యాచరణ కొన్ని రోజుల్లో వివరిస్తామన్నారు. తొలితగా కమ్యూనిస్టు యోధులు మాజీ ఎమ్మెల్యే పులు పుల వెంకట శివయ్య. గుర్రం జాషువా. మక్కెన చిన్న రామయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ సీనియర్ నేతలు శ్రీనునాయక్, రత్నబాబు, అయ్యన్న పాలెం రమణయ్య, అమృత పూడి కోట య్య, గుత్త కోటేశ్వరరావు, కే. వినయ్ కుమార్, అనుమల ప్రసాద్, ఆర్య వైశ్య జిల్లా అధ్యక్షులు జి. గురునాథం తుమ్మ వెంకటరెడ్డి, ప్రసంగించారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో మఖ్దూం మొహియుద్దీన్ జయంతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నిజాం నిరంకుశ పాలనలో విద్యా, ఉపాధ్యా యులహక్కులను కాపాడేందుకు మఖ్దూం మొహియుద్దీన్ స్వతంత్ర ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి ఉపాధ్యాయుల సమ స్యలపై రాజీలేని పోరాటాన్ని సాగించారని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్య దర్శి కె.కోటేశ్వరరావు, కార్యదర్శి పోటు శ్రీనివాసరావు కొనియాడారు. మఖ్దూం మొహియుద్దీన్ 117వ జయంతిని పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాల యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మఖ్దూం మొహియుద్దీన్ ప్రముఖ ఉర్దూ కవి, కమ్యూనిస్టు మేథావి, బహుముఖ ప్రజ్ఞాశాలి అని తెలిపారు. హైదరాబాద్లోని అనేక కంపెనీల్లో కార్మిక సంఘాలకు అధ్యక్షుడ య్యారని వివరించారు. నల్లగొండ జిల్లా హుజూర్నగర్ నుంచి శాసనసభకు ఎన్నికై ఫాసిజానికి వ్యతిరేకంగా, సమసమాజ స్థాపన కోసం క్రియాశీలకంగా ప్రగతి భావా లతో పీడితుల పక్షాన నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీ యులు మఖ్దూం అని కొనియాడారు. ఆయన ఒక ఉత్తేజం, కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు, విప్లవ వీరుడు, ఉద్యమాలకు ఊపిరి, నిరంకుశ పాలనపై గర్జించిన తుపాకీ తూటా కలాన్ని కత్తిగా మార్చుకున్న ఉద్యమ నాయ కుడు అని అన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి జీవితం మనందరికీ ఆదర్శమని వెల్లడించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షుడు మేకల కోటేశ్వరరావు, కార్యదర్శి వద్లాన జయప్రకాష్, జిల్లా కౌన్సిలర్ షేక్ జమీర్ బాషా, పట్టణ నాయకులు ఇనకొల్లు అంకమ్మరావు, టి.రాజేష్ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు అండగా ఉంటా ఆశీర్వదించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజకవర్గంలో తాను ముస్లిం సోదరులకు ఎప్పుడూ అండగా ఉంటానని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల తీర్చడంతో పాటు మౌలిక వసతులు పూర్తిగా కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్దేనన్నారు. గతంలో ఎప్పుడూ 30 ఏళ్ల క్రితం ఇళ్లు ఇచ్చినా.. ఇప్పటికీ ఆ ప్రాంతాల్లో కరెంటు, రోడ్లు వంటివి లేవన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన జగనన్న కాలనీల్లో అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. క్రోసూరులో సుమారు 650 మందికి జగనన్న ఇళ్ల స్థలాలు ఇస్తే అందులో 180కి పైగా ముస్లిం సోదరులకు ఇచ్చామన్నారు. సీఎం వైఎస్ జగన్కు, తనకు ముస్లిం సోదరులు అండగా ఉండి ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందన్నారు. జగనన్న కాలనీలో నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముస్లింలకు ఏడు అసెంబ్లీ స్థానాలు కేటాయింపుపై హర్షం

విశాలాంధ్ర-దుగ్గిరాల : ముస్లిం మైనార్టీ లకు రాజకీయంగా, సామాజికంగా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీపీ అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారని వైఎస్సార్సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు. ఆదివారం మండల కేంద్రం దుగ్గిరాలలోని ముర్తుజానగర్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు గుంటూరు ఈస్ట్, విజయవాడ వెస్ట్, నెల్లూరు సిటీ, కర్నూల్, కదిరి, కడప, మదనపల్లి 7 అసెంబ్లీ స్థానాలు కేటాయిం చారన్నారు. ఇది సామాజిక న్యాయనికి నిదర్శనమని, హర్షణీయమని అన్నారు. సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ రషీద్ సాహెబ్, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన జగన్

విశాలాంధ్ర-కారంపూడి: నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుంది అని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి జూలకంటి బ్రహ్మా రెడ్డి అన్నారు. ఆదివారం సుద్ద గుంతల కాలనీలో బీసీ, ఎస్టీ వర్గాలకు చెందిన 60 కుటుంబాల వారు బ్రహ్మా రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీ లో చేరారు. బ్రహ్మా రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి మాట తప్పిన వ్యక్తి జగన్ కాదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం లోకి వచ్చిన వారంలో సీపీఎస్ రద్దు చేస్తాను అని చెప్పి మాట తప్పిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. నాఎస్సీలు, నాఎస్టీలు, నాబీసీలు, నామైనారిటీలు అని ప్రగల్భాలు పలికే జగన్ వారికి ఏమి మేలు చేశారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసి ఆ నిధులను దారి మళ్లించి మోసం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో వరికపూడి సెల పూర్తి చేస్తేనే నామినేషన్ వేస్తాను అని చెప్పి ఇప్పుడు ఎన్నికలకు ఆరు నెలలు ముందు శంకుస్థాపన పేరుతో నియోజకవర్గ ప్రజలను వంచించిన వ్యక్తి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అని విమర్శించారు. కార్యక్రమంలో వసంత రామారావు, కరణం రవి, పట్టణ అధ్యక్షులు కటీకల బాల కృష్ణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, కాల్వ పేరయ్య పాల్గొన్నారు.

అవినీతిమయమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

విశాలాంధ్ర-అచ్చంపేట : మన ఇంటికి మన కొమ్మాలపాటి కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంబడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ మేనిఫెస్టో వాల్పోస్టులు గోడలకు అంటిం చారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే పథకాలు వివరిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారు. అవినీతిమ యమైన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, గ్రామ కమిటీ అధ్యక్షులు వారిపల్లి స్వామి, మచ్చ వెంకట్రావు, చౌడు వెంకటేశ్వర్లు, సందెపోగు ఏసు పాల్గొన్నారు.

ఏపీలో రైతులు తీసుకున్న అన్ని పంటల రుణాలను 2లక్షల రూ. లోపు రుణమాఫీ చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ శివయ్య భవనం రైతు సంఘం కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు వెనిగళ్ళ బాలాజీ అధ్యక్షతన రైతుల సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉలవలపూడి రాము పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మూడో తేదీన రాష్ట్ర రైతు సంఘం తీసుకున్న నిర్ణయాలను రైతులకు వివరిస్తున్న రేపు 5వ తేదీన జరుగు అసెంబ్లీ సమావేశాల్లో రైతులు తీసుకున్న అన్ని పంట రుణాలను రెండు లక్షల రూపాయలు లోపుఒకేసారి రుణమాఫీ చేయాలని. అదేవిధంగా రైతులకు సాగు సాయం కింద ఎకరాకు 15 వేల రూపాయలు సాగు సాయం కింద రైతులకు ప్రభుత్వంఇవ్వాలని అదే విధంగా ఇటీవల కురిసిన తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని అనేక రైతాంగ సమస్యలపై నిన్న విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఆఫీస్ బ్యానర్ల సమావేశంలో రైతాంగ సమస్యలపై అనేక అంశాలపై చర్చించడం జరిగిందని ఈటపై కార్య చరణ కూడా ప్రకటించడం జరిగిందని ఈ సమావేశంలో రాము రాష్ట్ర నిర్ణయాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు మద్దికుంట అంకుల్ మల్లికార్జున రావు, రంగబాబు రెడ్డి, మీరవలి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు దేవాదాయ భూములను ఆక్రమిస్తున్నారు



విశాలాంధ్ర-పిడుగురాళ్ల : వైసీపీ నాయకులు దేవాదాయ భూములనూ వదలట్లేదని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. ఆది వారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ఈ నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల్లో భూదందాలు పెద్దఎత్తున జరిగాయని, శివాలయానికి సంబంధించిన ఎండో మెంట్ భూములను 22ఏ కింద ఉండగా మాజీ ఎమ్మెల్సీ వీరభద్రుని రామిరెడ్డి, వీఆర్వో సత్య రెడ్డి, డాక్యుమెంట్ రైటర్ లింగారెడ్డితో కలిసి అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించు కున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. కోనంకి శివారు ప్రాంతాల్లో ఉన్న అసైన్డ్ భూములను 2014లో పట్టాలు ఇచ్చినట్టుగా అన్నపురెడ్డి రామిరెడ్డి, సుశీలమ్మ పేరు మీద నకిలీ పత్రాలు సృష్టించుకున్నారని అన్నారు. ఆరో వార్డులో హోసన్న మందిరం దగ్గర భూములను, ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ఉన్న భూములను వైసీపీ నేతలు కబ్జా చేశారని, ఆక్రమించుకున్న భూములను ఊటుకూరి శివ గోవింద రెడ్డి పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి అహర్నిశలు పాటుపడుతున్న సీఎం

విశాలాంధ్ర-రొంపిచర్ల : రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అహర్నిశలు పాటుపడ్డారని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలో నల్లగార్లపాడు గ్రామంలో ఆదివారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులు శ్రీనివాస రెడ్డికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో ఈ గ్రామంలో రూ.2.60 కోట్లు అభివృద్ధి పనులు చేయటం జరిగిందని అన్నారు. గ్రామ సచి వాలయాలను ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అమలుజేయటం జరిగిందని అన్నారు. గ్రామాలలో ఆరోగ్య సమస్యలు వస్తే గతంలో పట్టణాలకు వెళ్ళేవారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలలో విలేజ్ క్లినిక్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని అన్నారు. ఈ గ్రామంలో ఆర్బీకే బిల్డింగ్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అదేవిధంగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచి నీటిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కురుగంటి శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు పచ్చవ రవీంద్రబాబు, కామినేని వెంకయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీసీలను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వం

విశాలాంధ్ర-వినుకొండ : జగన్ అసమర్ధ పాలనలో రాష్ట్రంలో బీసీలు తీవ్రంగా నష్టపోయారని, బీసీలను దగా చేసిన జగన్ రెడ్డి ప్రభుత్వానికి బీసీలు ఐక్యంగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. వినుకొండ మండల స్థాయి టిడిపి జయహో బిసి సభ స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ సంఘం నాయకులు న్యాయవాది సైదారావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, జీవి ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 75 మంది బీసీలను పొట్టన పెట్టుకున్న కిరాతక వైసిపి ప్రభుత్వం అని ఆవేదన వ్యక్తం చేశారు. 2500 మంది బీసీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన దుర్మార్గుడు సైకో జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. ఎన్నికల ముందు బీసీలను ఆదుకుంటానని ఎన్నో వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక 56 బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకుండ వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు కుర్చీలు కూడా లేకుండా బీసీలను అత్యంత అవమానపరిచిన ఏకైక ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. బీసీలకు పెద్దపీట వేసి గుర్తింపు వచ్చింది అన్న ఎన్టీ రామారావు అని, బీసీ అంటే టిడిపి, టిడిపి అంటే బీసీల పార్టీ అని వెలుగెత్తి చాటారన్నారు. అటువంటి బీసీలపై సైకో జగన్ రెడ్డి కక్ష కట్టి బీసీ నాయకులు నేతలపై దాడులు, అక్రమ కేసులు పెట్టించడమే కాక అనేక మందిని హత్యలు చేయించి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్న ఎన్టీ రామారావు నాడు బీసీలకు 24 శాతం రిజర్వేషన్ కల్పిస్తే చంద్రబాబు నాయుడు పాలనలో మరో 10% కలిపి 34 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత టిడిపి దని అన్నారు. అటువంటి బీసీ రిజర్వేషన్లు జగన్ రెడ్డి వచ్చాక 10 శాతం తగ్గించి ద్రోహం చేశారన్నారు. రిజర్వేషన్ తగ్గింపుతో రాష్ట్ర వ్యాప్తంగా 16 వేల పదవులకు బీసీలు దూరమయ్యారని వివరించారు. రానున్న ఎన్నికల్లో బీసీ లంతా ఐక్యంగా టిడిపి వైపే రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు,సీనియర్ న్యాయవాది లాయర్ రామకోటేశ్వరరావు, డాక్టర్ చలపతి రావు, జరిగే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పట్టణం లోని జానపాడు రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన కార్య క్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురజాల నియోజక వర్గ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రైలు వంతెన ఏర్పాటు చేయడం ద్వారా జానపాడు, జూలకల్లు, కారంపూడి వాహనదారులకు, పట్టణ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి, పట్టణ వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

జగన్ అబద్ధాల యుద్ధాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగన్ అబద్ధాల యుద్ధాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సిద్ధం అంటూ ఊరూరా సభలు పెడుతూ జగన్ చెప్పిన అబద్ధాల్నే మళ్లీమళ్లీ చెబుతూ జనాన్ని మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అడుగుతున్నట్లు ప్రజలు కూడా రెండు బటన్లు నొక్కడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ అది అతడిని, అరాచక గ్యాంగ్లను శాశ్వతంగా ఇంటికి పంపించడానికే అని గుర్తుంచుకోవాలన్నారు. సిద్ధం సభల్లో మాట్లాడితే 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్ ఆ విషయంలో టీడీపీతో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇదే సమయంలో జగన్ వల్ల నష్టపోయిన ప్రతిఒక్కరు అతడి ఓటమికి తప్పక స్టార్ క్యాంపైనర్లు పనిచేస్తారని స్పష్టం చేశారు. చిలకలూరిపేట సుగాలి కాలనీ, మార్కండేయ నగర్, భావనుష్ నగర్ ప్రాంతా లకు చెందిన 100 కుటుంబాలు ఆదివారం ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి ప్రత్తిపాటి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసారి పార్టీ అధికారంలోకి రావడంతోనే చిలకలూరిపేట పట్టణంలో సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెడతామని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, గృహ నిర్మాణానికి సంబంధించి ప్రతిఒక్కరికీ మేలు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని ఆయన తెలిపారు.

రేపు కేజీ బేసిన్లోని గ్యాస్, చమురులో ఆంధ్రుల వాటాపై సమావేశం



విశాలాంధ్ర-చిలకలూరిపేట : మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న చమురు మనకే అందాలన్న సంకల్పంతో మంగళ వారం సాయంత్రం చిలకలూరిపేట సీపీఐ కార్యా లయంలో కేజీ బేసిన్లోని గ్యాస్, చమురులో ఆంధ్రుల వాటా అన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కేజీ బేసిన్ గ్యాస్, చమురు సాధన సమితి నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడకు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుంచి జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయిందని తెలిపారు. క్రిష్ణా గోదావరి బేసిన్లో గ్యాస్తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని, ఆంధ్ర తీరంలో ఉన్న చమురు నిక్షేపాలు దేశ ఆర్థిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయని తెలిపారు. 12వ ఆర్థిక సంఘం చెప్పినదానిని బట్టి సహజవనరులు ఏ రాష్ట్రంలో ఉంటే అక్కడ ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని, మన అవసరాలు తీర్చకుండానే, 1500 కిలోమీటర్ల దూరానవున్న గుజరాత్, మహారాష్ట్రకు మన తీరం నుంచి గ్యాసను తరలిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ అండతో సహజవనరులు రిలయన్స్ పాలవుతున్నాయని మండిపడ్డారు. మన వాటా మనకు ఇస్తే వంటగ్యాసను రూ.100లకే సరఫరా చేయ వచ్చని తెలిపారు. సమావేశానికి ప్రజాస్వామిక వాదులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

రైలు ఇంజన్కు గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల రైల్వేస్టేషన్ వద్ద ఆదివారం సాయంత్రం గుర్తుతెలియని మృతదేహం రైలు ఇంజన్కు వేలాడుతూ ఉండటాన్ని గమనించారు. పెదవడ్లపూడి దుగ్గిరాల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి రైలు తగిలి మరణించినట్లు భావిస్తు న్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లే ఈ ఎక్స్ప్రెస్ ముందు భాగంలో వ్యక్తిని ఢీకొట్టడంతో మృతదేహం గుర్తుపట్టనంతగా ఛిద్రం అయింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చలో విజయవాడ రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-వినుకొండ: "హలో ఆర్ఎంపీ పీఎంపీ " చలో విజయవాడ రాష్ట్ర సదస్సుకు గ్రామీణ వైద్యుల అధ్యక్షులు పాశం నాగ మల్లే శ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం బస్ స్టాండ్ నుండి శివయ్య స్తూపం వరకు ర్యాలి నిర్వహించి, ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించాలి అని నినాదాలు చేస్తూ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గ్రామీణ వైద్యులను గుర్తిస్తూ ఇచ్చిన 429 జీఓను అమలు చేయాలని నినాదాలు చేస్తూ "హలో ఆర్ఎంపీ&పీఎంపీ "చలో విజయవాడ రాష్ట్ర సదస్సుకు భారీగా వాహనాలతో బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో కే బ్రహ్మానందం, పి.వెంకటేశ్వరరెడ్డి, యం.బ్రహ్మయ్య, ఎం. సాంబివరావు, కే.నాగేశ్వం రావు, వెంకటేశ్వర్లు, నాసరయ్య, యన్.వెంకటేశ్వర్లు, యమ్. వీరాచారి, పేరయ్య నియోజకవర్గంలోని 5 మండలాల అధ్య క్షులు, కార్యదర్శులు ప్రకాశం జిల్లాలోనీ త్రిపురాంతకం, కురిచేడు, పుల్లల చెరువు మండల నాయకులతో 8 మండలాల సభ్యులు పాల్గొన్నారు.

టైలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-వినుకొండ : పల్నాడు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి పట్టణము మరియు నియోజక వర్గము నుండి టైలర్స్ అసోసియే షన్ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి వినుకొండ నుండి భారీగా మూడు వాహనాలలో సుమారుగా 40 మంది తరలి వెళ్లారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల గ్రామంలో ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా వినుకొండ పట్టణము నుండి కోశాధికా రిగా ఎండి. ఇస్మా యిల్, ఉపాధ్య క్షుడిగా సీహెచ్ గోవిందరాజులు, మరియు వర్కింగ్ ప్రెసిడెం ట్గా వదిపాటి కాశీ వెంకటాచారి జాయింట్ సెక్రెటరీగా ఎస్కే సైదా లను ఎన్నుకోవడం జరిగింది. వినుకొండ టైలర్స్ అసోసియేషన్ వారు టైలర్స్ పెద్దలు వీరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల నందు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫేర్వెల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ సాంబశివరావు, కండ్లగుంట హెచ్ఎం. బొడ్డపాటి వరప్రసాద్ మరియు పుల్లా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు జీవితం గురించి విలువైన సూచనలు సలహాలు తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్ తర్వాత ఎలాంటి కెరియర్ ఎంచుకోవాలి అనే విషయంపై విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. లింగారావు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.